## రామన్నకు బ్యాండ్ అసోసియేషన్ మద్దతు



కేటీఆర్‌కు మద్దతు తెలుపుతున్న బ్యాండ్ అసోసియేషన్ సభ్యులతో నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 13: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు తంగళ్లపల్లి మండలంలోని బ్యాండ్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అభినందించారు. ఇక్కడ నాయకులు పుర్మాణి రాంలింగారెడ్డి, పడిగెల రాజు, కోడి అంతయ్య, బ్యాండ్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఓటరు చైతన్య ర్యాలీ

ఇల్లంతకుంట, నవంబర్ 13: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ నిజాయితీగావినియోగించుకోలని జనవిజ్ఞాన వేదిక ఇల్లంతకుంట మండల కన్వీనర్ సావనపల్లి రవి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. డబ్బు, మద్యానికి ఓటు అమ్ముకోవద్దని, ప్రజాస్వామ్యంలో మన భవిష్యత్తును మార్చుకోవడానికి ఓటు అనేది చాలా కీలకమైందన్నారు. ఇక్కడ కాసుపాక శంకర్, సావనపల్లి రాములు, గొట్టు ముక్కుల చక్రపాణి, కోలమద్ది పరశురాములు, తెలంగాణ శ్రీనివాస్, అంతటి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సెస్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం

తెలంగాణ చౌక్, నవంబర్ 13: దీపావళి రోజు ప్రమాదవశాత్తు సెస్ కార్యాలయంలోని మొదటి అంతుస్తులో అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ. 5లక్షల ఆస్తి నష్టం జరిగినుట్లు సోమవారం సెస్ ఎండీ సూర్యచంద్రరావు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. కంప్యూటర్లు, ప్రింటర్స్, ఇతర విలువైన సామాగ్రి దగ్ధమైనట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు టౌన్ సీఐ ఉపేందర్ వెల్లండించారు.

### లైసెన్స్‌లేని పటాకుల దుకాణం నిర్వాహకులపై కేసు..

దీపావళి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మఘాట్ వద్ద లైసెన్స్ లేని పటాకులషాపు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా నిల్వచేసి దుకాణాలు నిర్వహిస్తున్న గొట్టు రమణయ్య, దూడం భిక్షపతిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## స్వగ్రామం చేరుకున్న మృతదేహం

చందుర్తి, నవంబర్ 13: మండలంలోని బండపల్లి గ్రామానికి రేగుల బాబు(35) ఫిట్స్‌తో కువైట్‌లో ఇటీవల మృతిచెందాడు. ఈ క్రమంలో సోమవారం బాబు మృతదేహం ఇంటికి చేరుకున్నది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## నూతన నియామకం

చందుర్తి, నవంబర్ 13: చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడు మాడుగుల కృష్ణాకర్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం సంయుక్త కార్యదర్శిగా నియమిస్తున్నట్లు అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన వారికి కృష్ణాకర్, ప్రెసిడెంట్ రవి కృతజ్ఞతలు తెలిపారు.

## త్రీడీ ఆర్ట్‌లో విద్యార్థిని ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 13: అక్షర కళోత్సవ్‌లో భాగంగా త్రీడీ ఆర్ట్స్ విభాగంలో బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న రామ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం వెంకటరమణ తెలిపారు. సోమవారం ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. ఇక్కడ ఉపాధ్యాయులు మాలతి, రేవతి, బాల్‌రెడ్డి, కిష్టారెడ్డి, సదానందరం, రమేశ్‌రెడ్డి, బాలయ్య, భరత్ ఉన్నారు.







సర్వారెడ్డిపల్లి, తాడిజెర్రి, గంగాధరలో చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రవిశంకర్‌ను ఆశీర్వదించాలి

- గడపగడపకూ బీఆర్ఎస్
- ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంగాధర, నవంబర్ 13: మండలంలోని సర్వారెడ్డిపల్లి, గంగాధర, తాడిజెర్రి, కురిక్యాల, మధురానగర్, గర్శకుర్తి, నాగిరెడ్డిపూర్ గ్రామాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు సోమవారం గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సంకె రవిశంకర్‌ను చొప్పదండి ఎమ్మెల్యేగా మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, సర్పంచులు మడ్లపెల్లి గంగాధర్, చిలుముల మంజులరమేశ్, వేముల లావణ్యఅంజి, రామిడి కనకమ్మ, పంజాల లక్ష్మి, నాయకులు న్యాలకొండ ప్రవీణ్‌రావు, రామిడి సురేందర్, పంజాల ఆంజనేయులు, రేగుల తిరుపతి, గంగాధర సంపత్, ఇరుగురాల రవి, నాయకులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

- కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు

గంగాధర, నవంబర్ 13: శాంతియుత వాతావరణంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు అన్నారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో కేంద్ర బలగాలు కవాతును ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు బలగాలు చౌరస్తాలోని నాలుగు రోడ్లల్లో కవాతు నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవడానికి కేంద్ర బలగాలకు, స్థానిక పోలీసులు సహాయ సహకారం అందిస్తారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభద్రతా భావానికి లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ సీఐ రవీందర్, ఎస్ఐ పుల్ల అభిలాష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మధురానగర్ చౌరస్తాలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర, పోలీసు బలగాలు

# రైతులకు ఆత్మబంధువు సీఎం కేసీఆర్

- తెలంగాణ వ్యతిరేకి రేవంత్‌రెడ్డి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, నవంబర్ 13: రైతు ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని, తెలంగాణ వ్యతిరేకి రేవంత్‌రెడ్డి అని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. 24 గంటల కరెంట్‌ను అందిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బీఆర్ఎస్ కావాలా..? 3 గంటల కరెంటు ఇస్తామని చెబుతూ తెలంగాణను అంధకారంలోకి నెట్టే కాంగ్రెస్ కావాలా? ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. మండలంలోని మధురానగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుంకె రవిశంకర్ మాట్లాడారు. చిన్న, సన్నకారు రైతులు ఉన్న తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల కరెంటు అవసరం లేదని, 3 గంటల కరెంటు చాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడని దుయ్యబట్టారు. తెలంగాణ వ్యతిరేకి రేవంత్‌రెడ్డిని నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం పదేండ్లు వెనక్కి వెళ్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆకలి చావులు, ఆత్మహత్యలు, ఎన్‌కౌంటర్లను చూశామని, స్వరాష్ట్రంలో పచ్చని పంట పొలాలు, ప్రజా సంక్షేమాన్ని చూశామన్నారు. నియోజకవర్గాన్ని రూ.1800 కోట్లతో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదించి ఓట్లు వేస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, కొడిమ్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పురోగోటి కృష్టారావు, గంగాధర, బోయినపల్లి మండల కో–ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, అజ్జు, సర్పంచులు వేముల లావణ్యఅంజి, మడ్లపెల్లి గంగాధర్, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, తోట వేదాంతి మహిపాల్, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు రామిడి సురేందర్, మడ్లపెల్లి రమేశ్, వాసాల గంగాధర్, ఎండీ అబ్బాస్, నల్ల నరోత్తంరెడ్డి, దోమకొండ మల్లయ్య, దూస అనిల్, మామిడిపెల్లి అఖిల్, గంగాధర వేణు, గంగాధర శ్రీకాంత్, ద్యావ సంజీవ్, మ్యాక కరుణాకర్, తూం తిరుపతి, గంగాధర రఘు ఉన్నారు.



మధురానగర్‌లో విలేకరుల సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన వీడియోను చూపిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్



హెలీప్యాడ్ పనులను పరిశీలిస్తున్న నాయకులు

## హెలీప్యాడ్ ఏర్పాట్ల పరిశీలన

గంగాధర, నవంబర్ 13: ఈనెల 17న చొప్పదండి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సభ సందర్భంగా మండలంలోని మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పత్తికుంటపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్ పనులను బీఆర్ఎస్ నాయకులు సోమవారం పరిశీలించారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదేశాల మేరకు సభా స్థలానికి దగ్గరలో హెలీకాప్టర్ దిగడానికి అనువుగా హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు వేముల లావణ్యఅంజి, కంకణాల విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, కరబూజ తిరుపతిగౌడ్, ఒగ్గు మల్లేశం, గంగాధర శ్రీకాంత్, రాగల్ల రమేశ్ తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

గంగాధర, నవంబర్ 13 : ఈనెల 17న చొప్పదండి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో సీఎం సభ స్థలాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి దాదాపు 50 వేల మందిని సీఎం సభకు తరలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, సర్పంచులు వేముల లావణ్యఅంజి, మడ్లపెల్లి గంగాధర్, కంకణాల విజేందర్‌రెడ్డి, నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, వడ్లూరి ఆదిమల్లు, రామిడి సురేందర్, పుల్కం నర్సయ్య, బూరుగు నర్సయ్య, బొజ్జ మహిపాల్, సముద్రాల అజయ్, గంగాధర శ్రీకాంత్, గుడిసె తిరుపతి, గంగాధర శంకర్ ఉన్నారు.